ఇది (ఆత్మ) అనే దానిలోనే మొత్తం జ్ఞానసాగరం యొక్క జ్ఞానం అంతా నిండి ఉంది. అన్నీ తెలుసుకున్నారు కదా! ఇదే ఆత్మిక నషా సదా ఉండాలి. ఇంత శ్రేష్టాత్మలు, ఇంత మహాన్ ఆత్మలు ప్రతీ అడుగు, ప్రతీ సంకల్పం, ప్రతీ కర్మ, స్మృతిచిహ్నంగా తయారవుతుంది. విధానంగా అవుతుంది. ఈ శ్రేష్ట స్మృతిలో ఉండండి. అర్థమయ్యిందా? మొత్తం విశ్వం యొక్క దృష్టి మీ పైనే ఉంది. నేను ఏది చేస్తానో అది విశ్వానికి విధానంగా మరియు స్మృతిచిహ్నంగా తయారవుతుంది. నేను అలజడి అయ్యానంటే ప్రపంచం అలజడిలోకి వస్తుంది. నేను సంతుష్టత, ప్రసన్నతలో ఉంటే ప్రపంచం కూడా సంతుష్టంగా ప్రసన్నంగా ఉంటుంది. ఇంత బాధ్యత విశ్వనిర్మాణానికి నిమిత్తం ఆత్మలైన మీ పై ఉంది. కానీ ఎంత పెద్ద బాధ్యతయో అంత తేలికగా ఉండాలి. ఎందుకంటే సర్వశక్తివంతుడయిన బాబా తోడుగా ఉన్నారు. మంచిది.

సదా ప్రసన్న చిత్త ఆత్మలకు, సదా మాస్టర్ విధాత, వరదాత పిల్లలకు, సదా సర్వప్రాప్తి స్వరూప సంతుష్ట ఆత్మలకు, సదా స్మృతి ద్వారా ప్రతీ కర్మ యొక్క స్మృతిచిహ్నం తయారు చేసుకునే పూజ్య మహాన్ ఆత్మలకు, విధాత మరియు వరదాత అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దాదీజీ, మోహినీజీ అక్కయ్య మరియు జగదీష్ అన్నయ్యలకు విదేశీ సేవకి సెలవు ఇస్తూ అవ్యక్త మహావాక్యాలు ..... 26-8-84

జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు బాప్‌దాదా జ్ఞాన సితారలైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈ రోజు త్రిమూర్తి కలయిక చూస్తున్నారు. జ్ఞానసూర్యుడు, జ్ఞాన చంద్రుడు మరియు జ్ఞాన సితారల యొక్క కలయిక జరుగుతుంది. ఈ త్రిమూర్తి కలయిక ఈ బ్రాహ్మణ ప్రపంచం యొక్క విశేష మధువనం మండలంలో జరుగుతుంది. ఆకాశమండలంలో చంద్రుడు మరియు సితారల కలయిక జరుగుతుంది. ఈ విశాల మధువనం మండలంలో సూర్యుడు మరియు చంద్రుని యొక్క కలయిక జరుగుతుంది. ఈ ఇద్దరి కలయిక ద్వారా సితారలకు జ్ఞాన సూర్యుని ద్వారా శక్తి యొక్క విశేష వరదానం లభిస్తుంది. మరియు చంద్రుని ద్వారా స్నేహం యొక్క విశేష వరదానం లభిస్తుంది. దీని ద్వారా ప్రియంగా మరియు లైట్‌హౌస్‌గా అవుతారు. ఈ రెండు శక్తులు సదా వెనువెంట ఉండాలి. తల్లి వరదానం మరియు తండ్రి వరదానం రెండూ సఫలస్వరూపంగా చేస్తాయి. అందరూ ఈ విధమైన సఫలతా శ్రేష్ట సితారలు. సఫలతా సితారలు అందరికీ సఫలతా స్వరూపంగా అయ్యే సందేశం ఇవ్వటానికి వెళ్తున్నారు. ఏ వర్గం ఆత్మలు ఏ కార్యం చేసినా అందరి లక్ష్యం మేము మా కార్యంలో సఫలం అవ్వాలి అని. మరియు సఫలత ఎందుకు కోరుకుంటారు? ఎందుకంటే మా ద్వారా అందరికీ సుఖశాంతి లభించాలి అని భావిస్తారు. పేరు యొక్క స్వార్థంతో చేస్తున్నా అల్పకాలిక సాధనాలతో చేస్తున్నా కానీ స్వపట్ల మరియు సర్వులకి సుఖ శాంతి లభించాలనే లక్ష్యం ఉంటుంది. లక్ష్యం అందరికీ మంచిగా ఉంది. కానీ లక్ష్య ప్రమాణంగా స్వస్వార్థం కారణంగా ధారణ చేయటం లేదు. అందువలన లక్ష్యం మరియు లక్షణాలలో తేడా ఉన్న కారణంగా సఫలత పొందటం లేదు. అలాంటి ఆత్మలకు తమ లక్ష్యం లభించే సహజ


Created by Universal Document Converter

సాధనం ఇదే వినిపించండి. ఒక శబ్దం యొక్క తేడా ద్వారా సఫలతా మంత్రం లభిస్తుంది. అది స్వార్థానికి బదులు సేవ యొక్క సేవార్థం. స్వార్థం లక్ష్యం నుండి దూరం చేస్తుంది. సేవార్థం ఈ లక్ష్యం పొందటంలో సహజ సఫలత సహజంగా పొందుతున్నారు. ఈ ఒక్క శబ్దం యొక్క తేడా యొక్క మంత్రం ప్రతి వర్గం వారికి వినిపించాలి. మొత్తం కలహాలు, అలజడులు, అనేక రకాల గొడవలు వీటన్నింటికి ఒకే కారణం " స్వార్థం ". అందువల్లనే సేవా భావం సమాప్తి అయిపోతుంది. ఏ వ్యాపారం వారైనా తమ కార్యం ప్రారంభించేటప్పుడు ఏ సంకల్పం తీసుకుంటారు? నిస్వార్థ సేవ యొక్క సంకల్పం చేస్తారు కానీ లక్ష్యం మరియు లక్షణాలలో నడుస్తూ నడుస్తూ మారిపోతున్నారు. ఏ వికారం వస్తున్న దానికి బీజం 'స్వార్థం' అందరికీ తమ లక్ష్యం పొందే సఫలత తాళం చెవి ఇవ్వాలి. మీరు అందరికీ సఫలత తాళం చెవి ఇవ్వటానికి వెళ్తున్నారు మరియు అన్ని ఇస్తున్నారు. కానీ ఖజానాకి తాళం చెవి ఎవరూ ఇవ్వరు. ఇంక ఎవ్వరు ఇవ్వరో అదే మీరు ఇవ్వాలి. సర్వఖజానాల తాళం చెవి మీ దగ్గర ఉంటే సఫలత లభిస్తుంది. ఈరోజు కేవలం కలయిక జరుపుకోవటం కోసం వచ్చారు.

రాజ్యతిలకం అయితే 21 జన్మలకు లభిస్తూనే ఉంటుంది. మరియు స్మృతి తిలకం కూడా సంగమ పేరు, సంస్కారం రోజూ బాప్‌దాదా ద్వారా లభించింది. బ్రాహ్మణులే స్మృతి తిలకధారులు మరియు రాజ్య దేవతలు. రాజ్య తిలకధారులు. మిగిలిన మధ్య స్వరూపం ఫరిస్తా స్వరూపం. వారి తిలకం సంపన్న స్వరూపం యొక్క తిలకం మరియు సర్వవిశేషతల యొక్క అలంకరింపబడిన కిరీటం. ఇలా తిలకధారి, కిరీటధారి, ఫరిస్తా స్వరూపం సదా డబల్ యొక్క సింహాసనాధికారి శ్రేష్ఠ ఆత్మలు. బాప్‌దాదా ఇదే అలౌకిక శృంగారం ద్వారా ప్రోగ్రామ్ జరుపుతున్నారు. కిరీటధారులు అయ్యారు కదా! కిరీటం, తిలకం మరియు సింహాసనం. ఇదే విశేష ప్రోగ్రామ్. అందరు ప్రోగ్రామ్ జరుపుకోవటానికి వచ్చారు కదా!

దేశ విదేశీ సఫలతా సితారలకు బాప్‌దాదా సఫలత యొక్క మాల కంఠహారంగా వేస్తున్నారు. కల్పకల్పం యొక్క సఫలతకి అధికారి విశేషాత్మలు. అందువలన సఫలత జన్మసిద్ధాధికారంగా ప్రతి కల్పం లభిస్తుంది. ఈ నిశ్చయం, నషా సదా ఎగురుతూ ఉండండి. పిల్లలందరి స్మృతి మరియు ప్రేమ యొక్క ప్రతి రోజు సంకల్పాలు చాలా స్నేహంతో విధిపూర్వకంగా బాబాకి చేరుకుంటున్నాయి. దీనికి కాపీగానే భక్తులు రోజూ తప్పకుండా మాల ధరిస్తారు. ఎవరైతే సత్యమైన సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉంటారో వారు అమృతవేళ చాలా స్నేహం యొక్క శ్రేష్ఠ సంకల్పాల రత్నమాలలు, ఆత్మిక గులాబీ యొక్క మాలలు రోజూ తప్పకుండా వేస్తారు. పిల్లలందరి మాలలతో బాప్‌దాదా శృంగారం అవుతారు. ఎలా అయితే భక్తులు మొదట తమ ఇష్ట దేవతకి మాలతో అలంకరిస్తారు. పుష్పాలు అర్పిస్తారు. అలాగే జ్ఞానీ ఆత్మలు స్నేహీ పిల్లలు కూడా బాప్‌దాదాకి తమ ఉత్సాహ ఉల్లాసాల యొక్క అర్పణ చేస్తారు. అలా స్నేహి పిల్లలకు స్నేహానికి రిటన్‌లో బాప్‌దాదా కోటానుకోట్లరెట్లు స్నేహం యొక్క వరదానాల యొక్క శక్తుల యొక్క మాలలు వేస్తున్నారు. అందరి సంతోషం యొక్క నృత్యం కూడా బాప్‌దాదా చూస్తున్నారు. డబల్‌లైట్‌గా అయ్యి ఎగురుతున్నారు మరియు ఎగిరింపచేసే ప్లాన్స్ తయారుచేస్తున్నారు. పిల్లలందరు విశేషంగా మొదటి నెంబర్ మీదిగా భావించి మొదటి నెంబర్‌లో నా స్మృతి బాబాకి వచ్చింది అని స్వీకరించాలి. అనేక పేర్లున్నాయి కానీ అందరూ నెంబర్ ప్రకారం స్మృతికి పాత్రులు.


Created by Universal Document Converter

మధువనం ఆత్మలందరూ శక్తిశాలి ఆత్మలు కదా! అలసిపోని సేవ యొక్క పాత్రను అభినయించారు. మరియు స్వఅధ్యయనం యొక్క పాత్రను కూడా అభినయించారు. సేవలో శక్తిశాలి అయ్యి అనేక జన్మల భవిష్యత్తు మరియు వర్తమానం తయారుచేస్తారు. కేవలం భవిష్యత్తు కాదు కానీ వర్తమానం కూడా వారి పేరు ప్రసిద్ధంగా ఉంది. వర్తమానం కూడా తయారు చేసుకున్నారు. భవిష్యత్తు కూడా జమ చేసుకున్నారు. అందరూ శారీరక విశ్రాంతి తీసుకున్నారు. ఇప్పుడు మరలా సీజను కోసం తయారయ్యారు. సీజన్‌లో జబ్బు ఉండకూడదు. అందువలన ఇది కూడా కర్మల ఖాతా పూర్తి చేసుకున్నారు.

వచ్చినవారందరికీ లాటరీ లభించింది. రావటం అంటే కోటానుకోట్లు జమ అవ్వటం. మధువనంలో శరీరం మరియు ఆత్మ రెండింటికీ రిఫ్రెష్‌మెంట్ (విశ్రాంతి) ఉంటుంది.

## బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా సిద్ధుల యొక్క ప్రాప్తి..... 19-11-84

"సదా అచంచలంగా స్థిరంగా ఉండండి." అనే వరదానాన్ని ఇచ్చే శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈ రోజు విశ్వ రచయిత తన యొక్క శ్రేష్ఠ రచన లేదా రచన యొక్క పూర్వ ఆత్మలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న పూర్వాత్మలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. పూర్వాత్మల ఆధారంగానే విశ్వం యొక్క సర్వాత్మలకి మరియు శాంతి లభిస్తుంది మరియు లభించాలి. అనేకాత్మలు పూర్వాత్మలను శాంతిదేవ్ అంటూ స్మృతి చేస్తున్నారు. అటువంటి సమయంలో శాంతిదేవ్ ఆత్మలు మాస్టర్ శాంతి సాగరుడు, మాస్టర్ శాంతి యొక్క సూర్యుడు తమ శాంతి కిరణాలను, శాంతి అలలను దాత పిల్లలు దేవ్‌లా అయ్యి అందరికీ ఇస్తున్నారా? ఈ విశేష సేవ చేసే అభ్యాసీ అయ్యారా? లేక రకరకాల సేవలలో నిమగ్నం అయిపోయి, ఈ సేవకు ఖాళీ మరియు అభ్యాసం తక్కువగా ఉంటుందా? ఎలాంటి సమయమో అలాంటి సేవ స్వరూపంగా మీకు మీరు అవుతున్నారా? ఒకవేళ ఎవరికైనా దాహం వేస్తుంటే మీరు గొప్ప భోజనం పెడితే సంతుష్టం అవుతారా? అలాగే వర్తమాన సమయం శాంతి మరియు శక్తి యొక్క అవసరం ఉంది. మనసాశక్తి ద్వారా ఆత్మలకి మనసాశాంతి అనుభవం చేయిస్తున్నారా? వాణీ ద్వారా చెవుల వరకు సందేశం చేరుస్తున్నారా? కానీ వాణీతో పాటూ మనసా శక్తి ద్వారా మనస్సు వరకు చేరుకున్నారా? మనస్సు యొక్క ధ్వని మనస్సు వరకు చేరుకుంటుంది. కేవలం నోటి యొక్క ధ్వని చెవులు మరియు నోటి వరకు ఉండిపోతుంది. కేవలం వాణీ ద్వారా వర్ణన శక్తి మరియు మనస్సు ద్వారా మననశక్తి, మగ్న స్వరూపశక్తి రెండు లభిస్తాయి. వారు వినేవారు మరియు వీరు తయారయ్యేవారు అవుతారు. ఇద్దరిలో తేడా వస్తుంది. కనుక సదా వాచా మరియు మనసాసేవలు రెండింటిలో వెనువెంట ఉండాలి. వర్తమాన సమయంలో విశేషంగా భారతవాసీయుల్లో ఏమి పరిస్థితి చూసారు? ఇప్పుడు శ్మశానవైరాగ్యవృత్తిలో ఉన్నారు. అటువంటి శ్మశాన వైరాగ్యవృత్తి వారిని బేహద్‌వైరాగిగా చేయటానికి స్వయం బేహద్ వైరాగ్యవృత్తి కలిగినవారుగా అవ్వండి. మీకు మీరు పరిశీలించుకోండి. అప్పుడు రాగం అప్పుడప్పుడు వైరాగ్యం రెండింటిలో నడుస్తున్నామా లేక బేహద్ వైరాగిగా అయ్యామా


Created by Universal Document Converter